జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 11.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-21 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak



లక్షా రెండు వేల ఓట్లతో

**యోగి విజయం**






## బీజేపీకి చేజారిన పంజాబ్

- పంజాబ్‌లోనూ తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్
- ఉజ్వల భారత్ నిర్మాణమే లక్ష్యం
- తాను ఉగ్రవాదిని కాదని నిరూపించారు
- పంజాబ్ విజయంపై కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మార్చి 10 (అక్షర వెలుగు):** ఆప్ విజయంతో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ జాతీయ రాజకీయాలపై మాట్లాడరు. ఒక అద్భుత భారత్ నిర్మణం కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి అందించే లక్ష్యంతో ముందుకు సాగుతామని అన్నారు. అలాగే కేజీవ్రాల్ ఉగ్రవాది కాదని పంజాబ్ ఓటర్లు తీర్పిచ్చారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ అన్నారు. పంజాబ్ ప్రజలు గర్జించి సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. పార్టీలన్నీ తమ పార్టీకి వ్యతిరేకంగా ఒక్కటయ్యాయని, వారిందరిదీ ఒకటే లక్ష్యమని అన్నారు. పెద్ద కుట్ర జరిగిందని ఆరోపించారు. అందరూ ఒక్కటై కేజీవ్రాల్ ఉగ్రవాది అని ప్రచారం చేశారని, కానీ ప్రజలందరూ కలిసి కేజీవ్రాల్ ఉగ్రవాది కాదని తీర్పు ఇచ్చారని అన్నారు. ఆయన అసలైన జాతీయవాదని, ఈ గడ్డ బిడ్డని కేజీవ్రాల్ అన్నారు. ఎన్నికల ప్రచారం సమయంలో కేజీవ్రాల్‌పై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ నేత కుమార్ విశ్వాస్ అయితే కేజీవ్రాల్‌పై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. వేర్పాటువాదులకు కేజీవ్రాల్ మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. అరవింద్ కేజీవ్రాల్ 'పంజాబ్ సీఎం, లేదంటే ఖలిస్థాన్ ప్రధానమంత్రి' కావాలను కుంటున్నారని కుమార్ విశ్వాస్ తీవ్ర ఆరోపణలు చేశారు. ÷కేజీవ్రాల్ వేర్పాటువాద అనుకూలురని కాంగ్రెస్, బీజేపీ ప్రచారం చేశాయి. ప్రతిపక్షాల ఆరోపణలకు కేజీవ్రాల్ బదులిస్తూ (మిగతా 3వ పేజీలో)

# 4 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభంజనం





యూపిలో చరిత్ర సృష్టించిన బిజెపి

నాలుగు దశాబ్దాల తరవాత వరుసగా రెండోసారి అధికారం

ఫలించిన మోడీ, యోగీ డబుల్ ఇంజన్ నినాదం

**లక్నో, మార్చి 10 (అక్షర వెలుగు):** ఉత్తరప్రదేశ్‌లో బిజెపి చరిత్ర సృష్టించింది. తాజా ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే మరోమారు అధికారంలోకి రావడం ఖాయం అయ్యింది. 40 ఏళ్ల తరవాత వరుసగా రెండోసారి అధికారం లోకి రావడం ద్వారా బిజెపి చరిత్ర సృష్టించబోతున్నది. ఎగ్జిట్ పోల్ అంచనాలె దాదాపుగా నిజం అవుతున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో బీజేపీ మరోసారి ప్రభుత్వ దిశగా దూసుకెళ్తోంది. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో తొలి రౌండ్‌లోనే మ్యాజిక్ ఫిగర్ 202ను దాటేసి ఆధిక్యంలో దూసుకెళ్తోంది. ప్రాంతీయ పార్టీలతో జత కలిసి కూటమిగా వెళ్లినా.. అఖిలేష్ యాదవ్‌కు నిరాశే ఎదురైంది. కాంగ్రెస్, బీఎస్పీ, ఎంఐఎంలకు భంగపాటు తప్పలేదు. ఉత్తర ప్రదేశ్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ తనకు తిరుగు లేదని నిరూపించింది. మోదీ-షా ప్రచార మాయజా లంతో యోగి సర్కార్‌కే రెండోసారి పట్టం కట్టేందుకు ఓటర్లు మొగ్గు చూపించారు. ఫలితాల సరళిని గమనిస్తే.. మెజారిటీ స్థానాలు బీజేపీ సునాయాసంగా గెలుచు కోనుంది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే స్థానాలు కొద్దిగా తగ్గినప్పటికీ.. యోగి నేతృత్వంలో సుస్థిర బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం అయ్యింది. ముఖ్యంగా యూపీలో బీజేపీకి సోషల్ ఇంజినీరింగ్ బాగా కలిసొచ్చింది. (మిగతా 3వ పేజీలో)

## యూపిలో ఫలించని ప్రియాంక ఎత్తులు



- కాంగ్రెస్ పార్టీ వారసత్వాన్ని తిరస్కరించిన ప్రజలు
- రాహుల, ప్రియాంకల నాయకత్వంపై నీలి నీడలు

**న్యూఢిల్లీ, మార్చి 9 (అక్షర వెలుగు):** ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ ఉత్తర ప్రదేశ్లో మళ్లీ కమలం వికసించింది. అధికార పగ్గాలను తిరిగి బీజేపీ కైవసం చేసుకుంది. భారీ విజయం దిశగా దూసుకుపోతోంది. ప్రధానంగా కాంగ్రెస్ చరిత్ర ముగిసిందని ప్రియాంక కూడా నిరూపించారు. ఇక ప్రజలు తమను నమ్మడం లేదని ప్రియాంకను పంపించడంతో రుజువయ్యింది. ఎన్నో ఆశలు పెట్టినా ప్రియాంక రిష్మా ఏ మాత్రం లేదని నిరూపితం అయ్యింది. కాంగ్రెస్ ఇక పంజాబ్‌తో పాటు యూపిలోనూ ఆశలు కోల్పోవాల్సిందే. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ మానియాకు యోగి ఆదిత్యనాథ్ ఇమేజ్ తోడుకావడంతో అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయ దుందుభి మోగించింది. మోడీ-యోగి ఆదిత్యనాథ్‌లు యూపీలో డంబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారంటూ బీజేపీ ఎన్నికల్లో ప్రచారం చేసింది. ఆ ప్రచారానికి తమ ఓట్ల ద్వారా ప్రజలు ఆమోదం తెలిపారు. 35 ఏళ్ల తర్వాత అక్కడ అధికారంలో ఉన్న పార్టీ వరుసగా రెండోసారి అధికారంలోకి రావడం విశేషం. యోగి ఆదిత్యనాథ్ రెండోసారి ఆ రాష్ట్ర సీఎం కానున్నారు. మొత్తం 403(మిగతా 3వ పేజీలో)

## మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం



- ఇచ్చిన హామీ మేరకు కెసిఆర్ ఉద్యోగ ప్రకటన చేశారు
- ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లు పెట్టి ప్రోత్సహిస్తాం
- ఉద్యోగ ప్రకటనపై మోడీ సర్కార్ చిత్తశుద్ది చూపలేకపోయింది
- నిష్ఠలకు ఇచ్చిన సాయం గోరంతం మాత్రమే
- అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** తెలంగాణలో సిఎం కెసిఆర్ ప్రకటించినట్లుగా బిజెపి కేంద్రంలో ఎందుకు ఉద్యోగ ప్రకటన చేయలేక పోయిందని శాసనసభలో మంత్రి కెటిఆర్ నిలదీసారు. కెసిఆర్ కొలువుల ప్రకటనపై విమర్శలు చేస్తున్న బిజెపి నేతలు దీనికి సమాధానం చెప్పాలన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ నేతల మాటలు కోట్లలో ఉంటాయి.. పనులేమో పకోడిలా ఉంటాయి. నరం లేని నాలుక కదా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతారని అసెంబ్లీ వేదికగా అన్నారు. ఒకేసారి 80,039 ఉద్యోగాల భర్తీకి ప్రకటన(మిగతా 3వ పేజీలో)

## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

మోహినీ అలంకారంలో స్వామివారు ఊరేగింపు



**యాదాద్రి భువనగిరి, మార్చి 10 (అక్షర వెలుగు):** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఏడో రోజు ఉదయం స్వామివారు జగన్మోహిని అలంకార సేవలో బాలాలయ తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధుల్లో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు. వేద మంత్రాలు, వేదపారాయణాలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ప్రధానార్చకులు నల్లన్ థిగళ్ లక్ష్మీ నరసింహచార్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. రాత్రి 9 గంటలకు అశ్వ వాహనం పై స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం అంగరంగ వైభవంగా సాగనుంది.

## పంజాబ్‌లో ఓటమిదిశగా సోనూసూద్ సోదరి



**చండీఘడ్, మార్చి 9 (అక్షర వెలుగు):** పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన సోనూసూద్ సోదరి మాళవిక సూద్ వెనుకంజలో ఉన్నారు. తన ప్రత్యర్థి అభ్యర్థి కంటే మాళవిక వెనుకబడ్డారు. కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన సోనూసూద్ సోదరే ఓటమి దిశగా పయనిస్తుండటం విశేషం. సోనుసూద్ సోదరి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పంజాబ్ ఎన్నికల కమిషన్ తన ప్రచారకర్తగా సోనుసూద్ నియమకాన్ని ఉపసంహరించుకుంది.

## పాడిరైతులకు రూ.4 లక్షల ప్రోత్సాహకం

కులవృత్తుల వారికి భరోసా నింపాం

శాసనసభలో మంత్రి తలసాని వెల్లడి




**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసి, కులవృత్తుల మీద ఆధారపడిన వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. విజయ డెయిరీ టర్నోవర్ రూ. 750 కోట్లకు చేరిందన్నారు. రూ. 4 చొప్పున ప్రోత్సాహకం ఇవ్వడం వల్ల పాల రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తలసాని సమాధానం ఇచ్చారు. రోజుకు 162.68 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. పాలిచ్చే పశువుల పంపిణీ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ పాడి రైతులకు 75 శాతం సబ్సిడీ, ఇతర లబ్దిదారులకు 50 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు(మిగతా 3వ పేజీలో)

## లూజ్ టంగ్.... కిరి కిరి కింగ్

బుల్‌డోజర్లు సిద్ధంగా ఉన్నాయన్న రాజాసింగ్

మరోమారు వివాదాస్పద వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** గతంలో యూపీలో ఉండాలంటే యోగీ అనాల్సిందేనని.. బీజేపీకి ఓటేయకుంటే బుల్డోజర్లతో తొక్కిస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్.. మరోసారి తన నోటికి పని చెప్పారు. బుల్డోజర్లు సిద్ధంగా ఉన్నాయని.. యూపీ బుల్డోజర్లు తెలంగాణకు సైతం వస్తున్నాయని రాజసింగ్ పేర్కొన్నారు. యూపిలో ఫలితాలపై ఆయన మాట్లాడుతూ.. యోగీ నాయకత్వాన్ని యూపీ ప్రజలు సమర్థించారని రాజసింగ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ అవినీతి, కుటుంబ పాలనను బుల్డోజర్లతో తొక్కిచ్చేస్తామన్నారు. డబ్బులు సంపాదన కోసమే దేశ వ్యాప్తంగా ఎంఐఎం పోటీ చేస్తోందన్నారు. ఎంఐఎంతో బీజేపీ దోస్తీ అనేది.. కేవలం (మిగతా3వపేజీలో)

## కళ్యాణలక్ష్మితో బాల్య వివాహాలకు చెక్

కులాంతర వివాహాలకు కూడా ప్రోత్సాహం


శాసనసభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి గంగుల కమలాకర్



**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయడంతో తెలంగాణలో బాల్య వివాహాలను అరికట్టగలిగామని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. తెలంగాణలో కులాంతర వివాహాలకు కూడా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అమలు చేసి, చెక్‌లు అందిస్తున్నామని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. కులాంతర వివాహాలకు ఇబ్బంది లేదు. భార్య బీసీ, భర్త ఓసీ అయినప్పటికీ చెక్‌లు ఇస్తున్నామని తెలిపారు. ఈ(మిగతా 3వ పేజీలో)

# కెసిఆర్ హిందూ వ్యతిరేక వ్యాఖ్యలు

### పార్టీకి రాజీనామా చేసిన గోషామహల్ నేత గోవింద్ రాఠి



**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** కొంత కాలంగా సీఎం కేసీఆర్ హిందూ మతంపై దాడి చేసేలా వ్యాఖ్యలు చేయడం తనను తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని, అందుకే టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆ పార్టీ గోషామహల్ నియోజకవర్గ నాయకుడు గోవింద్ రాఠి తెలిపారు. బుధవారం కోఠిలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మనోజ్ జైశ్వాల్‌తో కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ గతంలో హిందువులు, బొందువులు అన్నారని, తాజాగా వనపర్తిలో కాషాయం జెండాపై వ్యాఖ్యలు చేయడం బాధకలిగించిందని అన్నారు. హిందూ వ్యతిరేక విధానాలతో ముందుకు వెళ్తున్న పార్టీలో తాను కొనసాగనని, అందుకే తన రాజీనామా లేఖను పార్టీ అధికారనాయకత్వానికి ఫ్యాక్స్

# రామగుండం ప్రాంతంపై నిర్లక్ష్యం తగదు

### బూడిద మాఫియాపై చర్యలు తీసుకోవాలి

**రామగుండం, మార్చి 10 (అక్షర వెలుగు):** దేశానికి వెలుగును అందిస్తున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతం నిరాదరణకు లోనవుతోందని రామగుండం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మండిపడ్డారు. ఇతర ప్రాంతాల్లో విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పేందుకు రామగుండం సింగరేణి దోహదపడింది. ఎన్ని ప్రభుత్వాలు మారిన రామగుండంలో బిపిఎల్ రాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండంను చీకటి మాయం చేయాలని చూస్తున్నారు. రామగుండం ప్రాంతంపై ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు. రామగుండంలో జరుగుతున్న బుడిద మాఫియా పై విజిలెన్స్ విచారణ జరిపించాలి. కుందనపల్లి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించి, పునరావాసం కల్పించాలి. నిరుద్యోగులకు అసెంబ్లీలో ఉద్యోగ ప్రకటన చేయడం ఆహ్వానిస్తున్నాం కానీ ఆచరణ చేసి చూపించండి. రామగుండం జెన్ కో,ఇతర విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న ఆర్టిజన్ ,కాంట్రాక్టు ఉద్యోగుల ను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా అసెంబ్లీలో బీ పవర్ హౌస్ ను విస్తరణకు హామీ ఇప్పించాలి. లేదంటే రామగుండం ప్రజలకు క్షమాపణ చెప్పలని మక్కన్ సింగ్

# పంజాబ్‌లో స్పష్టమైన ఆధిక్యంలో ఆప్

**చండీఘడ్, మార్చి 10 (అక్షర వెలుగు):** పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఆమ్ ఆద్మీ.. పార్టీ పంజాబ్‌లో క్లీన్ స్వీప్ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలను చీపురు పార్టీ ఊడ్చిపడేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ భారీ అధిక్యం లో దూసుకుపోతోంది. ఇప్పటికే మ్యాజిక్ ఫిగర్ దాటుతూ.. ఏకంగా 100 స్థానాల అధిక్యం దిశగా ముందుకు సాగుతోంది. దీంతో మరో రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఏర్పాటు సంకేతాలు పంపింది. ఈ క్రమంలోనే ఆప్ పార్టీ చీఫ్ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఢిల్లీలోని హనుమాన్ ఆలయానికి వెళ్లారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు కలిసి ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పాలనా విధానం నేడు జాతీయ స్థాయికి వెళు న్నదని పేర్కొన్నారు మనీష్ సిసోడియా.

# నేటినుంచి షర్మిల ప్రజాప్రస్థానం యాత్ర



**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర శుక్రవారం నుంచి ప్రారంభంకానుంది. నల్గొండ జిల్లా కొండపాక గూడెం నుంచి పాదయాత్రను షర్మిల మొదలు పెట్టనున్నారు. ఉదయం 11.30 గంటలకు లోటస్ పాండ్ నుంచి భారీ కాన్వాయ్‌లో వైఎస్సార్‌టీపీ అధినేత్రి కొండపాక గూడెంకు చేరుకోనున్నారు. శుక్రవారం కొండపాక గూడెం నుంచి నార్కట్ పల్లి వరకు 5 కిలేమేటర్ల మేర పాదయాత్ర చేయనున్నారు. అనంతరం సాయంత్రం నార్కట్ పల్లిలో భారీ భహిరంగ సభలో షర్మిల పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ మేరకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. రైతులకు, నిరుద్యోగుకలు మద్దతుగా మావి ఈ యాత్రచేపట్టారు.

# యూపిలో ఫలించని ప్రియాంక ఎత్తులు

(మొదటి పేజీ తరువాయి..) మంది సభ్యులతో కూడిన యూపీ అసెంబ్లీలో.. మ్యాజిక్ ఫిగర్ 202 స్థానాలు. అధికార బీజేపీ 263 స్థానాల్లో అధిక్యంతో భారీ మెజార్టీ దిశగా దుసుకుపోతోంది. మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌కు యూపీ అధికార పీఠం అందని ద్రాక్షే అయ్యింది. సమాజ్‌వాది పార్టీ-ఆర్ఎల్డీ కూటమి 110 స్థానాల్లో ముందంజలో నిలవగా.. బీఎస్పీ 4 స్థానాలు, కాంగ్రెస్ 4 స్థానాల్లో ముందంజలో నిలుస్తున్నాయి. ఇతరులు 3 స్థానాల్లో ముందంజలో ఉన్నారు. యూపి ఎన్నికల ఫలితాలు ఆసక్తిగా మారాయి. గురువారం ఫలితాలు వెల్లడి కావడంతో మరోమారు ప్రస్తుత సిఎం యోగి మళ్లీ సిఎం అవుతారని తేలింది. ఇకపోతే ప్రధానంగా మొన్నటి ఎన్నికలు బిజెపి, ఎస్పీల మధ్యనే నడిచాయని గమనించాలి. ప్రతిపక్షలు ఉమ్మడిగా పోటీ చేయకపోవడం కూడా విపక్షాల ఓటు దెబ్బతిందనే చెప్ఆపలి. అలాగే బిఎస్పీ పెద్దగా ప్రభావం చూపక పోవచ్చన్న అంచనాలే నిజమయ్యాయి. అంతేగాకుండా మహిళలను, యువతను లక్ష్యంగా చేసుకుని ప్రియాంక గాంధీ రాజకీయ ప్రయోగం చేసినా ఆమె ఛరిష్మా ఏ మాత్రం లేదని తేలిపోయింది. ఆమె రాజకీయంగా పూర్తిగా దెబ్బతినేలా ఫలితాలు వచ్చాయి. ఆమెకు కూడా రాముల్ కన్నా దుర్భర పరిస్థితి ఎదురయ్యిందనే చెప్పాలి. ఇకపోతే అధికార బిజెపిలో ఎంపిగా ఉంటూ..పక్కలో బల్లెంటా వరుణ్ గాంధీ విమర్శలు చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు. కాంగ్రెస్‌కు స్థానం లేదని ఈఫలితాలు మరోమారు చాటాయి. దీంతో యూపిలో ఇక సోనియా గెల్చుకున్న రాయబరేలి ఎంపి సీటు కూడా రేపు గెలవడం అంత ఈజీ కాకపోవచ్చు. ఇకపోతే అధికారం దక్కించుకునేంతగా ఎస్పీ చేసిన పప్రయత్నాలు కూడా ఫలించలేదు. యోగి ఆదిత్యనాథ్, మోదీ విధానాలు, నిర్ణయాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత లేదని, బిజెపిని ఓడించేంత ప్రబలంగా మారలేదని కూడా నిరూపితం అయ్యింది. దీనికి కారణం అవినీతి రహిత పాలన ఓ కారణం అయితే , యోగీ అద్భుత నాయకత్వం కూడా కారణమని చాలామంది భావించారు. 2012-17 మధ్య కాలంలో అఖిలేశ్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం యాదవులు- ముస్లింలు కేంద్రంగా పాలన జరిగిందని, అప్పటి దుష్పరిపాలన ఫలితాల ప్రభావం ఇతర వర్గాలపై ఇప్పటికీ ఉన్నదన్న ఆరోపణలు వచ్చాయి. అయితే కేవలం ఆదిత్యనాథ్‌కే సమర్థ పాలన సాధ్యమని ప్రజలు నిరూపించారు. యూపీలో బిజెపికి సరైన ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందుంచడంలో ప్రతిపక్షాలు విఫలం అయినట్లే. కేంద్రంలో మోదీ విధానాలు, ఆదిత్యనాథ్ అయిదేళ్ల పాలన పట్ల వ్యతిరేకత లేదని నిరూపించారు. అలాగే ప్రియాంకను కూడా ప్రజలు గుర్తించలేదు.

# ఉద్యోగాల జాతరపైనా విమర్శలా

### మండిపడ్డ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి10(ఆర్ఎన్ఎ): సిఎం కెసిఆర్ ప్రకటించిన ఉద్యోగాల జాతరపై విపక్షాల విమర్శలను అధికార పార్టీ నేతలు ఎండగట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ 80 వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. దీనిపై ప్రతిపక్ష నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ప్రకటన మాత్రమే చేశారు.. ఇంకా నోటిఫికేషన్‌లు ఇవ్వలేదని.. సంబరాలు చేసుకుంటున్నవారికి పిచ్చి ముదిరిందంటూ వ్యాఖ్యానించారు. అయితే ప్రతి పక్షాల విమర్శలను అధికార టిఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. కేసీఆర్ అంటే కొలువులు, చదువులు, రూపాలు అని ఆయన అన్నారు. తెలంగాణ రాదని చెప్పారు కానీ తీసుకొచ్చింది కేసీఆర్ అని, కాళేశ్వరం కట్టలేరు అన్నారు కానీ కేసీఆర్ కట్టి చూపించారన్నారు. లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు కేసీఆర్ ఇచ్చారని, ప్రతి పక్షాలు చిన్న మెదడు చితికి పోయిందని అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. కేసీఆర్ ఒక సూపర్ స్టార్ అని ఆయన కొనియాడారు. రేవంత్ రెడ్డి మెదడు దొబ్బిందని, కేసీఆర్ టీఆర్ఎస్ మోసపూరిత పార్టీ అంటున్నాడు రేవంత్ అని, వారిని నమ్మి నిరుద్యోగులు మోసపోకండని ఆయన అన్నారు. నేను ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తానని, చక్కగా చదువుకోండి అంటూ ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ అనుబంధ సంస్థల నిరుద్యోగులు ఈ ఉద్యోగాలకు ప్రిపేర్ అయి జాబులు తెచ్చుకోండని వెల్లడించారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

### పర్యాటకంగా సరళాసాగర్, కోయిల్ సాగర్ ప్రాజెక్టుల అభివృద్ధి

### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి శ్రీనివాసగౌడ్



**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** సరళాసాగర్, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఇతర దేశాలతో పోటీ పడే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఈ రెండు ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమాధానం ఇచ్చారు. కోయిల్ సాగర్ ప్రాంతాన్ని ఒక మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి రూ. 8 కోట్ల 30 లక్షలతో ప్రతిపాదన పంపామన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందగానే అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. సరళా సాగర్ కూడా అద్భుతమైన ప్రాంతం. ఈ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక అద్భుతమైన చరిత్ర ఉంది. ఇక్కడున్న చారిత్రాత్మక కట్టడాలు, జలపాతాలు, అడవులు ప్రసిద్ధి గాంచినవి. గతంలో చాలా నిర్లక్ష్యానికి గురైనవి. పర్యాటకంలో 14.69 శాతం అభివృద్ధి జరిగిందన్నారు. అత్యధిక సంఖ్యలో ఊహించని రీతిలో రాష్ట్రానికి పర్యాటకులు వస్తున్నారు. గతంలో 70 లక్షల మంది వస్తే, తెలంగాణ ఏర్పడిన తర్వాత కరోనా కంటే ముందు 3 కోట్ల మంది పర్యాటకులు రాష్ట్రానికి వచ్చారు. కొత్తగా నిర్మించిన అనేక రిజర్వాయర్లను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇతర దేశాలతో పోటీ పడే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కోయిల్ సాగర్ వద్ద ఈ నెల 17న బోటింగ్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. కాటేజీల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కరివెనను అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రసిద్ధి గాంచిన దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. సోమశిల రిజర్వాయర్ వద్ద అద్భుతమైన కాటేజీలను నిర్మించామన్నారు. నెల రోజుల ముందే బుకింగ్ అవుతున్నాయని తెలిపారు. నాగార్జున సాగర్ వద్ద ఆసియాలోనే అతిపెద్ద బుద్ధవనం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు.

# అంబేడ్కర్ కలల సమాజాం కోసం కెసిఆర్ కృషి

### రాష్ట్రంలో అమలవుతున్న పథకాలే నిదర్శనం

### అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో గువ్వల బాలరాజు

**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని స్థాపించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నారని టీఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. స్వయం పాలనలో ప్రజలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని పేర్కొన్నారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడారు. కొన్ని రాష్ట్రాలముఖ్యమంత్రులు వ్యాపార కోణంలో పాలన కొనసాగిస్తున్నారని బాలరాజు మండిపడ్డారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలను దృష్టిలో ఉంచుకుని మానవీయ కోణంలో పరిపాలన కొనసాగిస్తున్నారు. అందుకు అనుగుణంగా బ్జడెట్‌ను రూపకల్పన చేశారు. పేదల అభివృద్ధి కోసం పరితపిస్తూ పాలన కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలో మేం పని చేయడం సంతోషంగా ఉంది. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలకు అధికంగా నిధులు కేటాయించారు. పేదల కండ్లలో ఆనందభాష్పాలు రాలుతున్నాయి. రాష్ట్ర పథకాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఐ అండ్ పీఆర్ విభాగాన్ని వాడుకోవాలన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజలు అక్కున చేర్చు కుంటున్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశ రూపురేఖలు మారే అవకాశం ఉంది. దేశంలో ని పేదరికాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రధాని ఆలోచించని విధంగా దళితబంధు అనే అద్భుతమైన పథకాన్ని కేసీఆర్ అమలు చేస్తున్నారు. ఈ పథకం దేశ వ్యాప్తంగా అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. దళిత బంధు పథకం వల్ల దళితులు అభివృద్ధి చెందుతారని చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు విగ్రహాల పేరిట రాజకీయం చేస్తున్నారు. అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని స్థాపించేందుకు కేసీఆర్ చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. స్వయం పాలనలో ప్రజలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారు. గిరిజన, ఆదివాసీలు కూడా సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, మార్కెట్ కమిటీ చైర్మన్లుగా కొనసాగుతున్నారు. ఇదంతా కేసీఆర్ సంస్కరణల వల్లే సాధ్యమైందన్నారు. బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి తూట్లు పొడుచుతుంద న్నారు. మీకు అంబేద్కర్‌పై ప్రేమ ఉంటే దేశ వ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని బీజేపీకి గువ్వల బాలరాజు సవాల్ విసిరారు.

# తెలంగాణ బీజేపీలో కొత్త జోరు

- కెసిఆర్ ప్రత్యామ్నాయ రాజకీయాలపై సందిగ్ధత
- ప్రశాంత్ కిషోర్ వ్యూహాలపై సర్వత్రా ఆసక్తి
- మరింత దూకుడు పెంచనున్న తెలంగాణ బిజెపి నేతలు

**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** ఉత్తరప్రదేశ్‌లో రెండోసారి మళ్లీ అధికారంలోకి రావడంతో తెలంగాణపై ఆ ఫలితాల ప్రభావం చూపుతాయని బిజెపి భావిస్తోంది. మోదీ, అమిత్‌షా ద్వయం తెలంగాణపై దృష్టి పెడతారన్న ప్రచారం అప్పుడే మొదలయ్యింది. కేంద్రంపై కెసిఆర్ దాడి మొదలు పెట్టడంతో ఇక అనివార్యంగా బిజెపి దూకుడు పెంచే అవకాశాలు ఉన్నాయి. సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాలవైపు పావులు కదపడం కూడా రాష్ట్రంలో బీజేపీకి కలిసి రానుందని అంటున్నారు. సీఎం కేసీఆర్ జాతీయ స్థాయిలో బీజేపీయేతర, కాంగ్రెసేతర కూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తుండడం, తెలంగాణలో ప్రత్యామ్నాయ రేసులో కాంగ్రెస్, బీజేపీ పోటీ పడుతున్న నేపథ్యంలో యూపీ ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాల ప్రభావంతో జాతీయ స్థాయిలో ఫ్రంట్ ప్రయత్నాలను కేసీఆర్ ఆపేస్తారా.. లేక బీజేపీని ఓడించేందుకు ప్రాంతాయ శక్తులను ఏకం చేస్తారా.. అన్నది చూడాలి. కేసీఆర్ ప్లాన్ ఏంటి..? ప్రశాంత్ కిసోర్ వ్యూహాలేంటన్న దానికి త్వరలోనే స్పష్టత రానుంది. ఇక తెలంగాణలోనూ బీజేపీ దూకుడు పెంచనుంది. దాంతో ప్రత్యామ్నాయ రేసులో మరికాస్త ముందుకు వెళ్లే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి సత్తా చాటిన విషయం తెలిసిందే. ఈ రెండు స్థానాల్లో అధికార టీఆర్ఎస్ గెలిచేందుకు విశ్వప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ప్రజలు బీజేపీకే పట్టం కట్టడంతో టీఆర్ఎస్‌కు నిరాశ తప్పలేదు. అంతకుముందు 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా బీజేపీ నాలుగు ఎంపి సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా ఎవరూ ఊహించని విధంగా భారీగా సీట్లను సాధించింది. టీఆర్ఎస్‌కు గట్టిపోటీని ఇచ్చింది. ఇలా కొంతకాలంగా తెలంగాణలో మిగతా ప్రతిపక్ష పార్టీలతో పోల్చుకుంటే బీజేపీ ప్రభావం కొంత ఎక్కువగానే ఉంది. అటు కాంగ్రెస్ పరిస్థితి రాష్ట్రంలో మరి దారుణంగా ఉంది. గ్రూపు రాజకీయాలతో కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి సమయంలో తెలంగాణలో బీజేపీ ఎంతోకొంత ప్రభావం చూపడం ఖాయమని పరిశీలకులు అంటున్నారు. కేసీఆర్ సర్కారుతో రాజీపడొద్దంటూ.. ప్రజా సమస్యలపై పోరాడాలంటూ ఇప్పటికే అమిత్ షా పలుమార్లు సూచనలు చేశారు కూడా. తమ తర్వాతి టార్గెట్ తెలంగాణయేనీ.. అక్కడ వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయాలన్న పంతంతో పనిచేయాలని స్పష్టం చేశారు. కేసీఆర్ కూడా ఢిల్లీ బాట పడుతూ ఉండటం.. జాతీయ స్థాయిలో ఫ్రంట్ ఏర్పాట్లను చేస్తూ ఉండటాన్ని ఢిల్లీ బీజేపీ పెద్దలు నిశితంగా గమనిస్తున్నారు. బీజేపీతో పెట్టుకుంటే ఏపీలో టీడీపీకి ఏర్పడిన పరిస్థితినే టీఆర్ఎస్‌కు ఎదురవుతుందన్న సంగతిని తెలియజేయాలన్న పంతంతో ఉన్నట్టు బీజేపీ రాష్ట్ర నేతలు చెబుతున్నారు.

# 5 రాష్ట్రాల్లో బిజేపి ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి..)ముజఫర్‌నగర్ పంచాయితీ ఎన్నికల్లో ఫలితం చూపించడంతో.. అసెంబ్లీ ఎన్నికలకు ఇదే స్ట్రాటజీని కొనసాగించారు. ఓబీసీలు యోగి సర్కార్ వెంటే నడిచారు. అఖిలేష్ నేతృత్వంలోని ఎస్పీ కూటమి.. రెండో స్థానంలో నిలిచింది. అయితే చాలాగ్యాప్ తర్వాత ఎస్పీ వంద సీట్లు దాటడం కాస్త ఊరట ఇచ్చే విషయం. ఎంఐఎం ఓటింగ్ శాతం.. ఎస్పీపై ప్రభావం చూపిందని విశ్లేషకుల అంచనా. గతంలో ప్రతిపక్షం ఎప్పుడూ 50 సీట్ల కంటే ఎక్కువ గెలిచిన దాఖలాలు లేకపోవడం గమనార్హం. ఇక నాలుగుసార్లు యూపీని పాలించిన మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ.. కనీస ప్రభావం చూపలేకపోయింది. కాంగ్రెస్ కీలక నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం చేసినప్పటికీ.. ఫలితాల్లో మాత్రం పరిస్థితి ఘోరంగా కనిపిస్తోంది. ఇక యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ గోరఖ్ పూర్ స్థానంలో గెలుపుదిశగా పయనిస్తున్నారు. యూపీలో 70 ఏళ్ల తర్వాత రికార్డు బద్ధలు అయ్యేలా కనిపిస్తోంది. స్వాతంత్రం వచ్చాక యూపీకి ఒక సీఎం పూర్తిస్థాయి పదవి కాలం పూర్తి చేసుకున్నాక.. రెండోసారి ఎన్నిక కావడం ఇదే తొలిసారి కానుంది. అంతేకాదు దాదాపు 37 ఏళ్ల తర్వాత ఒక పెద్ద రాష్ట్రంలో.. బీజేపీ రెండోసారి అధికారంలోకి రావడం కూడా జరగనుంది. యోగి పాలనకు మోడీ ప్రభావం కూడా తోడయ్యింది. యూపిలో సీట్లు కోల్పోయినా బిజెపి అధికారం దక్కించుకుంటుందని సర్వేలు అన్నీ వెల్లడించాయి. ఇదే క్రమంలో అక్కడ ఎస్పీ బాగా పుంజుకుంటుందన్న మేరకు ఫలితాలు వస్తున్నాయి. మిగతా పార్టీలు నామమాత్రంగానే సీట్లు సాధిస్తాయని, అవి 20 నుంచి 30 సీట్ల వరకే సాధించవచ్చునని అంచనా వేశాయి. నిజానికి ఎగ్జిట్‌పోల్స్‌కూ, అంతకు ముందు ఇవే మీడియా సంస్థలు ప్రకటించిన ఓపీనియన్ పోల్స్, సర్వేల కూ పెద్ద తేడా లేదు. ఉత్తరప్రదేశ్‌లో కుల ప్రభావం ఎక్కువ. వివిధ కులాలు సంఘటితమయితే బిజెపి గెలుపు కష్టమని ఎస్పీ,కాంగ్రెస్ పార్టీలు ఆశపడ్డా ఫలితం లేకుండా పోయింది. సాగు చట్టాలపై జరిగిన ఉద్యమాలు, అధిక ధరలు, పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలు, అయిదేళ్ల బిజెపి పాలనపై వ్యతిరేకత చూపుతాయని భావించినా వాటి ప్రభావం పెద్దగా పడలేదు. బిజెపి గెలుపు అంత సులువు కాదన్న అంచనాలో కాంగ్రెస్, ఎస్పీలు విడివిడిగా పోటీ చేసి భంగపడ్డాయి. బిజెపికి పూర్తిగా అనుకూలంగా ఉన్న అగ్రవర్ణాల ఓట్లు యదాతథంగా ఆ పార్టీకే పడడం గమనించాలి. దీనికి తోడు యూపిలో యోగి ఆదిత్యనాథ్ పాలనా విధానాలపై ప్రజల్లో బాగా భరోసా పెరిగింది.

# మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..) చేసిన సందర్భంగా యావత్ తెలంగాణ యువత తరపున సీఎం కేసీఆర్‌కు పాదాభివందనం చేస్తున్నానని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. ఇది కొలువుల జాతర కాదు.. కొలువుల కుంభమేళా అని పేర్కొన్నారు. శాసనసభలో సభా నాయకుడిగా సీఎం అధికారికంగా ప్రకటించారు. ఉత్కంఠతో చూసిన ఉద్యోగ అభ్యర్థులు సంబురాలు చేసుకున్నారు. విద్యార్థులు, ఉద్యోగ అభ్యర్థులు చదువులో మునిగిపోయారు. ప్రధాన పార్టీలకు చెందిన ఓ ఇద్దరు నాయకులు సీఎం ప్రకటన నమ్మం అని స్టేట్‌మెంట్ చేశారు. కేసీఆర్ ప్రకటన నమ్ముతాం అనే వారు చదువుల్లో నిమగ్నమయ్యారు. నమ్మం అనే వారు మోదీ ఇస్తామన్న 2 కోట్ల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు. రెండు పారిశ్రామిక సమూహాలను కేంద్రం నిమ్జ్‌గా గుర్తించింది. ఒకటి జహీరాబాద్, రెండో హైదరాబాద్ ఫార్మా సిటీలను నిమ్జ్‌గా గుర్తించారు. దీనికి బ్రహ్మాండమైన మద్దతు వచ్చి, వేల కోట్ల నిధులు వస్తాయని, కోట్ల ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశించాం. 2016లో జహీరాబాద్ నిమ్జ్‌కు గుర్తింపు ఇచ్చింది.. ఆరేండ్లలో కేవలం రూ. 3 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఫార్మా సిటీకి నిమ్జ్ అని పేరు పెట్టి 2017లో జీవో ఇచ్చింది. ఈ ఐదేండ్లలో రూ. 5కోట్లు మాత్రమే ఇచ్చింది. ఇంతకంటే సిగ్గుచేటు ఉంటుందా? అని అడుగుతున్నాను. ఇకపోతే కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, పిల్లలకు భోజన సదుపాయాలు కల్పిస్తామని పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ వేదికగా తెలిపారు. ప్రభుత్వ ప్రకటన మీద విశ్వాసం ఉంటే, యువత మీద ప్రేమ ఉంటే.. ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. దీనికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా ఈ విషయంలో చొరవ చూపాలని కేటీఆర్ సూచించారు. టీ శాట్ ద్వారా పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తున్నాం. మాటలతో ఎద్దేవా చేయడం మంచిది కాదు. ప్రభుత్వ రంగంలో లక్ష ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పాం. గత టర్మ్‌లో లక్షా 32 వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేశాం. నిన్నటి ప్రకటనతో ఆ సంఖ్య 2 లక్షల 47 వేలకు చేరువైంది. నినాదాలు ఇవ్వకుండా.. అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని కేటీఆర్ చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. మేం కేవలం నినాదాలు ఇవ్వలేదు. ఫిట్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా అనేక అందమైన నినాదాలు బీజేపీ ఇస్తది. కానీ దాని వెనుకాల పాలసీలు ఉండవు. కరోనా సమయంలో పరిశ్రమలు మూతపడ్డాయి. ఆత్మనిర్భర్ కింద రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీ ఇస్తామని కేంద్రం చెప్పింది. దీంతో దేశంలోని పరిశ్రమలకు లాభం జరుగుతందని అనుకున్నాం. ఆ ప్యాకేజీ ఎక్కడ పోయిందో తెలవదు. అవి నోటి మాటలే. నాకు తెలిసీ ఒక్కరంటే ఒక్కరూ కూడా లాభం పొందలేదు. బీజేపీవి పచ్చి బోగస్ మాటలు అని కేటీఆర్ మండిపడ్డారు. భారతదేశంలోని కొత్త రాష్ట్రమైన తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలోనే ఈ విషయం వెల్లడైందన్నారు. భౌగోళికంగా 11వ పెద్ద రాష్ట్రం. జనాభా పరంగా 12వ అతిపెద్ద రాష్ట్రం. కానీ భారతదేశ ఆర్థిక రంగానికి 4వ అతిపెద్ద చోదక శక్తిగా ఉందని ఆర్బీఐ నివేదికలో తేలిందన్నారు. ఇది కేసీఆర్ ప్రభుత్వ ఘనతనే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ. 2 లక్షల 78 వేలు(130 శాతం) పెరిగిందని కేంద్ర గణాంకాలు చెప్తున్నాయి. జీఎస్‌డీపీ రూ. 11 లక్షల 54 వేల కోట్లు.. ఇంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ఏదైనా ఉందా? అని కేటీఆర్ అడిగారు. కానీ ఇది కొందరికి నచ్చడం లేదు. తెలంగాణ పచ్చబడుతుంటే.. కండ్లు ఎర్రబడుతున్నాయి. రాజకీయంగా పుట్టగతులుండవని భయపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

# లూజ్ టంగ్.... కిరి కిరి కింగ్



(మొదటి పేజీ తరువాయి..) ప్రచారం మాత్రమే నన్నారు. ఎంఐఎం తమకు రాజకీయ శత్రువని.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణను గెలుస్తామన్నారు. యూపీలో యోగీకి ఓటేయకుంటే..వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం రాజాసింగ్‌కు కొత్తమే కాదు. గతంలోనూ ఇలా ఇష్టాను సారంగా మాట్లాడి విమర్శల పాలయ్యారు. గతంలో యూపీ ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ.. 'యూపీలో ఉండాలనుకుంటే యోగి అనాల్సిందే. ఎన్నికల అనంతరం బీజేపీకి ఓటు వేయని వారి జాబితా తీస్తాం. వారి ఇళ్లపైకి బుల్డోజర్లు, జేసీబీలను పంపిస్తాం. ఇప్పటికే యోగి వేల సంఖ్యలో బుల్డోజర్లు, జేసీబీలను యూపీకి తెప్పించారు. బీజేపీకి ఓటు వేయని వారు ఎన్నికల తర్వాత యూపీ నుంచి వెళ్లిపోవాలని రాజాసింగ్ హెచ్చరించారు.

# కళ్యాణలక్ష్మితో బాల్య వివాహాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి..) విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేవన్నారు. ఒక వేళ ఎక్కడైనా సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులకు మంత్రి సూచించారు. లవ్ మ్యారేజ్ చేసుకున్న వారి విషయానికి వస్తే.. తల్లికి లేదా బిడ్డకు చెక్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఈ రెండు పథకాల కింద 10 లక్షల 26 వేల 396 మంది లబ్ది పొందారు. బీసీ సంక్షేమం ద్వారా 4,87,346 మంది, గిరిజన శాఖ ద్వారా 1,21,639 మంది, మైనార్టీ శాఖ ద్వారా 2,10,676, ఎస్సీ శాఖ ద్వారా 2,06,735 మంది లబ్ది పొందారు. ఈ రెండు పథకాలకు మొత్తంగా రూ. 8,673.67 కోట్ల ఖర్చు చేయడం జరిగింది. బీసీ శాఖ ద్వారా రూ. 4,355 కోట్లు, గిరిజన శాఖ ద్వారా రూ. 975 కోట్లు, మైనార్టీ శాఖ ద్వారా రూ. 1,682 కోట్లు, ఎస్సీ శాఖ ద్వారా రూ. 1,660 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో బాల్య వివాహాలు అరికట్టగలిగామని చెప్పారు. ఈ విషయం నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వేలో కూడా తేలిందని మంత్రి గంగుల కమలాకర్ చెప్పారు. ఈ పది రోజుల్లో సుమారు 12 వేల మంది లబ్దిదారులకు చెక్‌లు అందాయి. కొంత మంది పెళ్లి చేసుకున్న తర్వాత మూడు నాలుగు నెలలకు దరఖాస్తు పెట్టుకుంటున్నారు. ఆర్డీవో, ఎమ్మార్వో తనిఖీ తర్వాత చెక్‌లు అందిస్తామన్నారు. ఈ పథకాలకు నిధుల కొరత లేదు. దరఖాస్తు చేసుకున్న పదిహేను రోజులకే చెక్కులు ఇస్తున్నామని తెలిపారు. దరఖాస్తు పెట్టించే బాధ్యత సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తీసుకోవాలని మంత్రి గంగుల కమలాకర్ సూచించారు.

# పాడిరైతులకు రూ.4 లక్షల ప్రోత్సాహకం

(మొదటి పేజీ తరువాయి..). రూ. 246.25 కోట్లతో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో మెగా డెయిరీకి శంకుస్థాపన చేశామన్నారు. విజయ డెయిరీని విస్తరిస్తున్నాం, అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. పాలు ఉత్పత్తి చేస్తున్న రైతులకు రూ. 4 చొప్పున ప్రోత్సాహకాలు ఇస్తున్నామని చెప్పారు. పాల రైతుల సమస్యలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందన్నారు. మొబైల్ వెహికల్స్ అందించామన్నారు. వెటర్నరీ హాస్పిటల్‌తో పాటు సంచార వాహనాలను ఏర్పాటు చేసి మెడిసిన్స్‌ను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాడి సంపద పెంచుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు. మండలాల వారీగా కమిటీలు వేసి పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాబోయే రోజుల్లో పాడి పరిశ్రమకు మరింత డిమాండ్ రానుంది. కో ఆపరేటివ్ డెయిరీలకు తోడ్పాటును తప్పకుండా అందిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది

### మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 10 (అక్షర వెలుగు):** నిరుపేద ప్రజల ఇళ్లను ఎలాంటి నష్ట పరిహారం చెల్లించకుండా, నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈరోజు జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, ఇసి శేఖర్ గౌడ్, శివ కుమార్, రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శంకర్ గౌడ్, కౌన్సిలర్ మోహన్ నాయక్, ఎంపీటీసీ జయ నందం, నాయకులు కృష్ణ,మాజీ సర్పంచులు భూపతి గళ్ళ రాజు మరియు ఎంపిటిసిలు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉదయ్ పాల్ రెడ్డి, మరియు ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి,శ్రీహరి, ఎమ్మెన్నార్ టీం సభ్యులు, ఇల్లు కోల్పోయిన బాధితుల కుటుంబ సభ్యులు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని నింపి, ఇంటి స్థలం, నష్టపరిహారం మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేసి మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు చేపట్టాలని తెలిపారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ భాద ను వ్యక్తం చేస్తున్న బాధితులు, ఆపదలో ఇల్లు కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని పరామర్శించడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వినోబా నగర్ లోని జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ కుటీర్ ఆశ్రమంలో నేలమట్టమైన ఆశ్రమాన్ని చూసి అనంతరం అధికారులతో మాట్లాడి పునర్ నిర్మించడానికి మా సాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

## మాజీ ప్రజాప్రతినిధుల 3 వ రాష్ట్ర వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి

### నియోజక వర్గ అధ్యక్షులు బోడ కృష్ణ



**ఇబ్రహీంపట్నం, మార్చి 10 (అక్షర వెలుగు):** ఈనెల 21 తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి శంకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ కొత్తపేట్ లో జరిగే రాష్ట్ర 3 వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి అంటూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ప్రజాప్రతినిధుల సంఘం అధ్యక్షుడు కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,2022 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా కరీంనగర్ మాజీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరవుతారని వార్షికోత్సవ సభలో మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధుల సంఘం జిల్లా అధ్యక్షులు నిక్కి నరసింహారెడ్డి, యాచారం మండల అధ్యక్షుడు యాదయ్య, నరసింహ, చిన్న సాయిలు, శ్రీనివాస్, శ్రీనివాస చారి, బాలయ్య, తొట్ల మల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ మహిళలకు కొండంత అండ

### మేడిపల్లి నక్కర్త ఉప సర్పంచ్ అలంపల్లి సత్తమ్మ కృష్ణ



**ఇబ్రహీంపట్నం, మార్చి 10 (అక్షర వెలుగు):** యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామ ఉపసర్పంచ్ అలంపల్లి సత్తమ్మ కృష్ణ మాట్లాడుతూ, మహిళలకు కొండంత అండ సీఎం కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల సంక్షేమం అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్, కెసిఆర్ కిట్టు, అమ్మ ఒడి ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇంటి పెద్దగా నిలిచారని కొనియాడారు సంక్షేమ సారధి కెసిఆర్ మహిళాలోకం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని కొనియాడారు. కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని కెసిఆర్ వల్లనే మహిళలు అభివృద్ధి చెందుతున్నారని ఆమె తెలిపారు.

## నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఘనవిజయం

### కరీంనగర్‌లో బీజేపీ శ్రేణుల సంబరాలు

- టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన బీజేపీ శ్రేణులు
- కేంద్రంలో... రాష్ట్రంలో బీజేపీ డబల్ ఇంజన్ సర్కార్లు !
- తెలంగాణలో రాబోయేది డబల్ ఇంజన్ సర్కారే
- బిజెపి పట్ల విశ్వసనీయతకు ఎన్నికల ఫలితాలు నిదర్శనం
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, మార్చి 10 (అక్షర వెలుగు):** దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్లోని తెలంగాణ చౌక్లో సంబరాలు జరిపింది. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశానికి ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన బిజెపి ప్రధాని మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజానీకం బలంగా కోరుకుంటున్నారని చెప్పారు . కేంద్రంలో రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ ఉండాలనే ఆకాంక్ష దేశ ప్రజల్లో ఉందని , ఆ దిశగానే నాలుగు రాష్ట్రాలలోబీజేపీ పై విశ్వాసం ఉంచి ఆదరించి ఉత్తర ప్రదేశ్ , ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ లో ఘన విజయాన్ని అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరటాల శివ రామ కృష్ణయ్య, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ మేయర్ డి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవరెడ్డి, , జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి , కన్న కృష్ణ ,మాడ వెంకటరెడ్డి ,జిల్లా కార్యదర్శులు రాపర్తి ప్రసాద్ బింగి కరుణాకర్, , భాస సత్యనారాయణ, కొట్టే మురళి కృష్ణ, మాడుగుల ప్రవీణ్, కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ , సంకిడి శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రావు, జానపట్ల స్వామి,బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు గాయత్రి,బల్బీర్ సింగ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మర్రి సతీష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బండ రమణారెడ్డి పుప్పల రఘు, జాడి బాల్రెడ్డి ,కార్పొరేటర్లు కచ్చు రవి, కాసర్ల ఆనంద్, పెద్దపెల్లి జితేందర్, నరహరి లక్ష్మారెడ్డి, పాదం శివరాజ్, నాంపల్లి శ్రీనివాస్, కూర మైపాల్ రెడ్డి, జంగా జైపాల్, తూముల శ్రీనివాస్, సత్యనారాయణ , మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి తెరాస ధ్యేయం

### మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 10 (అక్షర వెలుగు):** గురువారం రోజు ఇబ్రహీంపట్నం మండలాల్లో మరియు స్థానిక ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో బొంగ్లూర్, ఎంపీ పటేల్ గూడ,ఉప్పరిగూడా పోచారం, ఎలిమినేడు, తులేఖలాన్, నాగన్ పల్లి రాయిపోల్, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిదిని స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో పలువురు అర్జీ పెట్టుకోగా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన పలు సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కులను స్థానిక ప్రజా ప్రతినిధులు,టిఆర్ఎస్ పార్టీ శ్రేణులుతో కలసి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ )ఈరోజు బాధితుల ఇంటి దగ్గరకు వెళ్లి నేరుగా వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బంటి మాట్లాడుతూ, నిరుపేదలకు అండగా నిలిచి వారి అభ్యున్నతికి కృషి చేయడమే కాకుండా, గ్రామాల్లో సమస్యల పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. రాష్ట్ర సీఎం కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో గ్రామాల్లో ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అనంతరం గ్రామాల్లో ఉన్న టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున గ్రామాల్లో స్వాగతం పలికారు. పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ,బీజేపీ పార్టీ కీ చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ )సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్,ఇబ్రహీంపట్నం మార్కెట్ మాజీ చైర్మెన్ సత్తు వెంకట రమణ రెడ్డి,అదిబట్ల వైస్ చైర్మెన్ కళమ్మజంగయ్య, మండల మున్సిపాలిటీ అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు చిలకల బుగ్గ రాములు,కొప్పు జంగయ్య,పొట్టి శ్రీకాంత్, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సర్పంచ్ ల ఫోరం బూడిద రామ్ రెడ్డి,వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీఫోరమ్ ఏనుగు భరత్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్,పాశం రవీందర్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన విభాగం టిఆర్ఎస్వి అధ్యక్షులు జెర్కొని రాజు,నిట్టు జగదీశ్వర్, సర్పంచులు చిలకల యాదగిరి, అశోక్ వర్ధన్ రెడ్డి, ఓరుగంటి అరుణగౌడ్, రవీందర్ రెడ్డి గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి,ఎంపీటీసీ లు మంగ రవీందర్, నాగమణి, జ్యోతి, మాదవి,తెరాస సీనియర్ నాయకులు భరత్ కుమార్, మంకాల దాస్, కృష్ణ,కొంగర బీరప్ప,చీమల జగన్నాథం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, నరసింహ, యాదగిరి, ఐలయ్య, డొంకని బాలు గౌడ్, మండల్, మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు తిరుమల రెడ్డి, నిమ్మల ప్రసాద్ గౌడ్, భగీరథ సాగర్, బద్రీనాథ్ గుప్తా, జానీ పాషా, పాతూరి రాజేష్ గౌడ్, ప్రవీణ్ నాయక్, మనీష్ రెడ్డి, ధ్రువ కుమార్, విక్రమ్, మహేష్ కుమార్, చంటి, బాషా, శరత్, మైనార్టీ నాయకులు రియజ్, షరీఫ్, తెరాస శ్రేణులు, బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు, తదితరులు ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న యువకుడు




**ఇబ్రహీంపట్నం, మార్చి 10 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న యువకుడు జై భీమ్ అనే నినాదాలతో హోరెత్తిపోయినారు స్నేహితులు. ఈ సందర్భంగా యువకుడు మహేందర్ మాట్లాడుతూ నేను పుట్టిన అప్పట్నుంచి అంబేద్కర్ తప్ప మరో దేవుడు లేడు అంటూ నేను ఈరోజు ఈ విధంగా ఉన్నానంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే బతుకుతున్నాం అని చెప్పారు. నేటి సమాజంలో అంటరాని వారిగా ఇంకా ఎన్నో చోట్ల అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని కులమత భేదాలను చూస్తున్నారని కుల మత బేదాలతో ఒరిగేదేమీ లేదని మనుషులంతా ఒక్కటే అని తెలిపారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పుట్టిన రోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలియజేశారు

## మాదక పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం

### కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం




**కరీంనగర్, మార్చి 10 (అక్షర వెలుగు):** కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో మాదక పదార్థాల కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహణలో భాగంగా 04 రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక అంబేద్కర్ స్టేడియం లో ఈ పోటీలను జిల్లా కలెక్టర్ వి కర్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి. కర్ణన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం ఉన్న ఈ ఫుట్బాల్ పోటీల ద్వారా విస్తృత ప్రచారం లభించి మాదక పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న లక్ష్య సాధనలో సఫలీకృతం కావచ్చన్నారు. మాదక పదార్థాలు దేశాభివృద్ధిని, వ్యక్తిగత ఎదుగుదలను నిరోధిస్తాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు ఈ ఆటల ద్వారా విస్తృత ప్రచారం లభించింది నియంత్రించబడ్డాయని పేర్కొన్నారు. మాదక పదార్థాలకు బానిసలు కావడం వల్ల యువత జీవితాలను నాశనం చేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కరీంనగర్ పోలీసులు పదార్థాల నియంత్రణ అవగాహన కల్పించే చర్యల్లో భాగంగా రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం మెరుగుపడటం కాకుండా స్నేహ సంబంధాలు పొందటం, మానాసికొల్లాసం లభిస్తాయని తెలిపారు. పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ మాట్లాడుతూ మాదక పదార్థాల నియంత్రణ చర్యలు పగడ్బందీగా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలకు ఆదేశిందని పేర్కొన్నారు. మాదక పదార్థాల వ్యసనం ప్రమాదకరమని చెప్పారు. కరీంనగర్ పోలీసులు నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీల్లో 12 జట్లు పాల్గొంటున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యాలను కల్పించారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు ఒక లక్ష రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు. తొలుత జరిగిన మ్యాచ్లో రంగారెడ్డి-నిజామాబాద్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్లో రంగారెడ్డి 07-0తో గెలుపొందింది. అనంతరం జరిగిన మ్యాచ్ లో తెలంగాణ పోలీస్- మెదక్ జిల్లా జట్లు తలపడ్డాయి. ఇందులో మెదక్ 2-0 గెలుపొందింది. నల్గొండ - ఆదిలాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో ఆదిలాబాద్ 3-0తో విజయం సాధించాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు అడిషనల్ కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యామ్ ప్రసాద్ లాల్, టౌన్ ఏసిపి తుల శ్రీనివాసరావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు నందేల్లి మహిపాల్, బేస్ బాల్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, డివైఎస్ ఓ రాజవీరు, పలువురు అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ యువతి మృతికి కారణమైన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

### జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం డిమాండ్.



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 10 (అక్షర వెలుగు):** దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇర్ప రాధ (23) భద్రాచలం పట్టణంలోని ఓ ప్రవేట్ వైద్యశాలలో నర్సుగా పనిచేస్తోంది. భద్రాచలం పట్టణానికి చెందిన ఒక లోకల్ చానల్లో కెమెరా మ్యాన్ గా విధులు నిర్వహిస్తున్న శేఖర్ అనే వ్యక్తి అమాయక అదివసి యువతిని ప్రేమ పేరుతో గత కొంత కాలంగా వేదింపులకు గురైంది. మహిళా దినోత్సవం రోజున శేఖర్ ఆ యువతికి ఫోన్ చేసి తనను ప్రేమించాలని మానసికంగా వేదించటంతో రాధ మనస్తాపం చెంది ఆ యువకుడితో వీడియో కాల్ మాట్లాడుతూనే ఆత్మహత్య చేసుకుంది. శేఖర్ అనే వ్యక్తికి నేర చరిత్ర ఉందని గతంలో ఇద్దరు అమ్మాయిల్ని ప్రేమ పేరుతో మోసం చేశాడు. రాధ మృతికి కారణమైన శేఖర్ ను కఠినంగా శిక్షించడంతో పాటు ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని మా ఊరి గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను ప్రధాన కార్యదర్శి కుర్సమ్ సారయ్య మండల కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలు చెప్పి తెలంగాణ యువతను మభ్య పెడుతున్న సీఎం కెసిఆర్ .

### సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.



**భద్రాద్రి కొత్తగూడెం,కరకగూడెం, మార్చి 10(అక్షర వెలుగు):** కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏ బ్లాక్ కోఆర్డినేటర్ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, 80,039 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని సీఎం కెసిఆర్ గారు తెలంగాణ యువతను మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారు అని అన్నారు.. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దమ్ముంటే వెంటనే టి ఎస్ పి ఎస్ సి నోటిఫికేషన్ ద్వారా ఏప్రిల్ నెల లోపే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరొద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తా అన్నారు, ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ ఒక్కరికైన నిరోద్యోగ భృతి ఇచ్చారా అని ప్రశ్నించారు. యువత గుర్తించాలి 8 ఎండ్లుగా ఉద్యోగాలు ఇవ్వని టిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు ఖాళీలను భర్తీ చేస్తామంటే అది ఒక రాజకీయ డ్రామా అని గుర్తించండి అని అన్నారు. సొంత జాగలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇస్తామనీ మాయ మాటలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, ఇప్పుడు 3 లక్షలకు దిగజారరన్నారు..కావున ఇప్పటికైనా ఈ కల్లబొల్లి మాటలు మానేసి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, కార్యదర్శి షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం



**భద్రాద్రి కొత్తగూడెం, కరకగూడెం , మార్చి 10 (అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కన్నాయిగూడెం గ్రామంలో గత 25 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్నటువంటి గిరిజన పోడు రైతు సుతారి శ్రావణ్ కుమార్ తండ్రి సుతారి నరసింహారావు అనే వ్యక్తి కి తాము సాగుచేసుకుంటున్న టువంటి భూమిలో ఫారెస్ట్ అధికారులు మొక్కలు నాటుతామని నోటీసులు చూపించడంతో తాము సాగు చేసుకున్నటువంటి భూమి నీ ఫారెస్ట్ వాళ్ళు స్వాధీనపరచుకుంటే తమ జీవనాధారమైన భూమిని కోల్పోతానని తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. విషయం గమనించిన గ్రామస్తులు వెంటనే అతన్ని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు తరలించారు. అక్కడి వైద్యులు అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తేల్చి చెప్పి వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. తన ప్రాణానికి ఏమైనా హాని జరిగితే దీనికి కారకులైన ఫారెస్ట్ అధికారులే పూర్తి బాధ్యత వహించాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్క ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి పోడు భూమి దరఖాస్తులు స్వీకరించి మరోవైపు అదే ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులతో పోడు సాగుచేసుకుంటున్న అటువంటి భూములలో మొక్కలు నాటే ప్రయత్నం చేస్తోందని గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం కన్నాయిగూడెం గ్రామంలో వీరాపురం బీట్ అధికారి అయిన విజయ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని ఆధ్వర్యంలో వారి సిబ్బందితో వచ్చి కన్నాయిగూడెం గ్రామంలో పోడు సాగు చేసుకుంటున్న రైతుల భూములలో యంత్రాలతో ట్రెంచ్ లను తీసి మొక్కలు నాటుతామని గ్రామస్తులను హెచ్చరించి వెళ్లారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మా పోడు భూములను వదులుకోమని,ఫారెస్ట్ అధికారులు గిరిజనులపై చేస్తున్న దౌర్జన్యం పై గిరిజనులు అందరం ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ పరిస్థితికి కారణం అయినటువంటి బీట్ అధికారి విజయ్ పై కేసు నమోదు చేసి , అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామస్తులు కల్తి రత్తయ్య, సుతారి నరసింహారావు, ఉకే కేశవరావు , కలం లక్ష్మయ్య, వార్డు మెంబర్ పోలెబోయిన రామయ్య,పోలెబోయిన పుల్లయ్య,పీసా కమిటీ ఉపాధ్యక్షులు పోలెబోయిన శేఖర్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి ఊకె నరేష్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు ఊకే గణేష్, ఊకే వెంకటేశ్వర్లు, ఊకే నరసింహారావు, పోలెబోయిన అశోక్ , గొప్ప సతీష్ డిమాండ్ చేస్తున్నారు.

## ఆప్ కా పంజాబ్



(మొదటి పేజీ తరువాయి..)తాను.. ప్రజల కోసం ఆసుపత్రులు, పాఠశాలలు కట్టిస్తున్న ఉగ్రవాదినని అన్నారు. అంతేకాదు, ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. తాను వేర్పాట వాదులకు అను కూలమైతే మోదీ ఎందుకు నిరూపించలేకపోయారని, ఆ ఆరోపణలపై ఎందుకు విచారణ జరిపించలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాల ఆరోపణలను పటాపంచలు చేస్తూ పంజాబ్ ఓటర్లు మాత్రం కేజ్రీవాల్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారు.

## గ్రంథాలయంలో పాఠకులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్

త్వరలోనే పాఠకులకు అందుబాటులోకి డిజిటల్ లైబ్రరీ



**కరీంనగర్, మార్చి 10 (అక్షర వెలుగు):** పాఠకులకు డిజిటల్ గ్రంథాలయాన్ని త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. స్మార్ట్ సిటి అభివృద్ధిలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేయనున్న డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణం కోసం కలెక్టర్ గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయం స్థానంలో ఏర్పాటు చేయనున్న డిజిటల్ గ్రంథాలయ భవన నిర్మాణం పనుల వల్ల పాఠకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు కోసం త్వరలోనే నాలుగు అంతస్తుల్లో భవన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ప్రస్తుత గ్రంథాలయానికి, పాఠకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గ్రంథాలయ పాలకులకు సూచించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ప్రస్తుతం పాఠకులు దిన పత్రికలు పఠనం చేస్తున్న భవన గదులను, గ్రంథాలయ ఆవరణలోని ఖాళీ స్థలాలను కలెక్టర్ కు చూపించారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం లో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ సేవాఇస్లావత్, డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్ ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, గ్రంథాలయ కార్యదర్శి సరిత, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## 17న కరీంనగర్‌కు మంత్రి కేటీఆర్ రాక

- పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కరీంనగర్ నగర పర్యటన ఏర్పాట్లు ప్రారంభం
- మానేరు రివర్ ఫ్రంట్, 24/7 వాటర్ సప్లై,
- పలప స్మార్ట్ సిటీ పనులకు భూమీ పూజ చేయనున్న మంత్రి



- మంత్రి సభ కోసం మార్కుఫేడ్ గ్రౌండ్‌లో స్థలాన్ని పరిశీలించిన మేయర్ సునిల్ రావు,
- డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, కార్పోరేటర్లు

**కరీంనగర్, మార్చి 10 (అక్షర వెలుగు):** ఈ నెల 17 వ తేదిన పురపాలక శాఖ మరియు ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కరీంనగర్ నగర పర్యట చేయనున్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో పలు అభివృద్ధి పనులతో పాటు మానేరు రివర్ ఫ్రంట్ మరియు 24 గంటల మంచి నీటి పథకం పనులకు భూమీ పూజ చేసి( శంఖు స్థాపన ) పనులు ప్రారంబించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రోజు నగరంలో నగర ప్రథమ పౌరులు యాదగిరి సునిల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ, కమీషనర్ సేవా ఇస్లావత్ మరియు పలువురు కార్పోరేటర్లు అధికారులు ఏర్పాట్లు ప్రారంబించారు. పర్యటన ఏర్పాట్లలో భాగంగా నగరంలోని రాంనగర్ మార్క్ ఫేడ్ గ్రౌండ్ ను సందర్శించారు. సభకు సంబందించిన స్టేజ్ అరెంజ్ మెంట్స్, పార్కింగ్ మరియు అభివృద్ధి పనులన శిలాఫలకాల ఏర్పాటు పై అధికారులతో కలిసి చర్చించారు. మంత్రి గంగుల కమలాకర్, వినోద్ కుమార్ ల ఆదేశాల ప్రకారం ఏలాంటి ఏర్పాట్లు చేయాలనే అంశాల పై సూదీర్ఘంగా చర్చించుకున్నారు. జనాల అంచాల మేరకు సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సంధర్బంగా మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ. మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ పర్యటనను విజయ వంతం చేసేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. నగర అభివృద్ధి పనుల శంఖు స్థాపన కోసం మంత్రి కేటీఆర్ నగర పర్యటనకు రానున్న నేపథ్యంలో వారం రోజుల ముందు నుండే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మానేరు రివర్ ఫ్రంట్, 24 గంటల మంచి నీటి సరఫరా, పలు స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను ప్రారంభం చేసేందుకు మంత్రి కేటీఆర్ రానున్నారని తెలిపారు. అనంతరం ప్రజలతో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పై సభ ద్వారా ప్రసంగించి కరీంనగర్ జిల్లా తో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయనున్నారని తెలిపారు. మంత్రి కేటీఆర్ పర్యటనను ప్రజల విజయవంతం చేసి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహాకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, కార్పోరేటర్లు బోనాల శ్రీకాంత్, ఐలేంధర్ యాదవ్, వాల రమణ రావు, గందె మాదవి మహేష్, నగరపాలక సంస్థ అధికారులు ఈఈ కిష్టప్ప, డీఈలు మసూద్ అలీ, ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు, ఏఈ వాణీ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ మండల కేంద్రంలో బిజెపి సంబరాలు



**పెద్దపల్లి, మార్చి 10 (అక్షర వెలుగు):** భారతదేశంలో సెమీఫైనల్గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో విజయఢంకా మోగించి భారతదేశంలో మరోసారి బిజెపి పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మార్గం సుగునమైన తరుణంలో, బిజెపికి ఎవరు పోటీ కారు బిజెపికి ఎవరు సాటిరారు అని మరోసారి నిరూపించి నాలుగు రాష్ట్రాల ఎన్నికల విజయోత్సవ సంబరాలు కమాన్ పూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జంగ పల్లి అజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, మట్ట శంకర్, మచ్చ గిరి రాము, ఇరుగు రాల పోషము,దండే లక్ష్మి నారాయణ,పడాల కనకయ్య,మట్ట మల్లేష్,సుద్దాల మూర్తి,దండే రమేష్,మేకల నరేష్,బర్ల సదా నందం, బుదర్తి శ్రీనివాస్,మేదరి లింగ స్వామి, మట్ట రాజయ్య, అర్కటి ఓంకార్, జంగ పల్లి శేఖర్,చిప్ప కుర్తి సాగర్, అరెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి ఆర్థిక సహాయం



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 10 (అక్షర వెలుగు):** పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువతి తోకల మజ్ను (19) గుండె ఆపరేషన్ కై, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి గారు తనవంతుగా 5000 రూ. ఆర్థిక సహాయం అందించారు. తమకు ఆరోగ్య శ్రీ కార్డు లేదని చెప్పగా, వెంటనే అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయమని కోరారు.. పలువురు బాధితులకు తన వంతు బాధ్యతగా గౌరవనీయులు కంది సుబ్బారెడ్డి గారు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ, బాసటగా నిలవడం పట్ల మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపరేషన్ కొరకు ఇంకా మూడు లక్షలు ఖర్చు అవుతాయని, ఆదుకునే దాతలు తమను సంప్రదించాలని బాధితురాలు కోరారు.

## 'కిసాన్ మార్చ్'ను విజయవంతం చేయాలి

### కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్



**ములుగు, మార్చి 10 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సూడి సత్తిరెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించేలా ఏర్పాటుచేసిన బడ్జెట్టుకు నిరసనగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ గారు విచ్చేసి రేపు శుక్రవారం గాంధీభవన్ యందు జరిగే కిసాన్ మార్చ్ కార్యక్రమానికి మండలంలోని రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జంపాల ప్రభాకర్ గారు మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూయించిందని ఆరోపించారు గత ఏడాదితో పోలిస్తే బడ్జెట్లో 745.65 కోట్ల కోత పెట్టారని అన్నారు అలాగే నష్టపోయిన రైతులకు తగు న్యాయం కూడా చేయలేదు అన్నారు 194 జీఓ ప్రకారం ఆత్మహత్య చేసుకున్న రైతులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అంశాన్ని కూడా అసెంబ్లీలో చర్చించలేదని అన్నారు అలాగే ప్రధానంగా రాష్ట్రంలో ఏక కాలంలో రైతు రుణ మాఫీ చేయాలని ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తరుగు పేరుతో రైతుల శ్రమను దోచుకుంటున్న మిల్లర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని మద్దతు ధరను పెంచాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ధరనిలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెరాస ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రేపు గాంధీ భవన్ యందు జరగబోయే కిసాన్ మార్చ్ ను విజయవంతం చేయడానికి మండలం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు రైతులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కణతల నాగేందర్ రావు(బుజ్జి అన్న) కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి పాలడుగు వెంకటకృష్ణ సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి చిలుకబత్తిని లూకాస్ నన్నెబొయిన అశోక్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు

### ఉపాధ్యాయులకు స్వాగతం



**ములుగు, మార్చి 10 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని బుస్సాపూర్ గ్రామంలోని పాఠశాలకు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం మరియు ఎం ఈ ఓ దివాకర్ గారు మరియు చల్వాయి ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కుంజ రాజేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సింగం శ్రీలత గ్రామ ఉపసర్పంచ్ బేతి దేవేందర్ రెడ్డి , పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిక్కుల వెంకటేష్



**ములుగు, మార్చి 10 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలో గల చల్వాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల చైర్మన్ చిక్కుల వెంకటేష్ గారు భోజనం సమయంలో పిల్లలకు మధ్యాహ్న భోజన తనిఖీ చేయడం జరిగింది పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలి అని చెప్పి మరియు పరిశుభ్రత పాటిస్తూ పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలి అని కూరగాయలు నాసిరకం కాకుండా నాణ్యత బాగుండాలి అని ఆయన అన్నారు వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

### పాల్గొన్న బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ



**మునుగోడు, మార్చి 10 (అక్షర వెలుగు):** మునుగోడు మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమాన తలమీద అలుపెరుగని పోరాటం చేసి, అనగారిన వర్గాలలో విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కరణ కర్త సావిత్రి బాయ్. పూలే ఐన తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి అనేక సామాజిక ఉద్యమాలు నడిపారని ఆయన అన్నారు. 1849లో అహ్మదాబాద్ పూణే సహారా ప్రాంతాల్లో పాఠశాలను ప్రారంభించారు. ముఖ్యంగా కార్మికులు, రైతులు, స్త్రీల కోసం సావిత్రిబాయి పూలే రాత్రి బడులను ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పించారు, ఇప్పటివరకు సమాజం పట్ల ఇంతటి నిబద్ధతతో తమ జీవితాన్ని ప్రజల కోసం ధారపోసిన గొప్ప ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం పూలే దంపతులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి, కస్తూర్బా స్కూల్ ఎస్ ఓ సంధ్యారాణి, అయితరాజు రేణుక తదితరులు పాల్గొన్నారు

## యూపి ప్రజల తీర్పును గౌరవిస్తున్నా

### అక్కడి ఓటర్లు బిజెపిని గెలపించుకున్నారు

### యూపి ఫలితాలపై ఓవైసీ హుందా ప్రకటన



**హైదరాబాద్, మార్చి 10 (అక్షర వెలుగు):** యూపీ ప్రజలు బీజేపీకి అధికారం అప్పగించాలని నిర్ణయించుకున్నారని, వారి నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈవీఎంల లోటుపాట్లు లేవనెత్తుతూ ఓటమిని దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తాయని ఇది ఈవీఎంల తప్పిదం కాదని, ప్రజల మనస్సుల్లో నాటుకున్న చిప్‌దేనని ఓవైసీ వ్యాఖ్యానించారు. బీజేపీ విజయం సాధించిందని అయితే ఇది 80-20 విజయమని అన్నారు. లఖింపూర్ ఖేరిలో కూడా బీజేపీ విజయం సాధించడంతోనే తాను 80-20 పర్సెంట్ విజయంగా వ్యాఖ్యానిస్తున్నానని అన్నారు. ఈ సంస్కృతి మరికొన్నేండ్లు కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు దీన్ని గుర్తెరగాలని చెప్పారు. రేపటి నుంచి తాము క్షేత్రస్థాయిలో పనిచేస్తామని వచ్చే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు రాబడతామని అన్నారు. యూపీలో మైనారిటీలను కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గురించి తాను మాట్లాడి ఆ పార్టీని ఎందుకు గౌరవించాలని ఓవైసీ ప్రశ్నించారు. ఇక బహుజన్ సమాజ్ పార్టీ ఉనికి కీలకమని, ఆ పార్టీ మళ్లీ బలోపేతం కావాలని ఆకాంక్షించారు. దేశానికి బీఎస్పీ అవసరమని అన్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఆ పార్టీకి ప్రముఖ పాత్ర ఉందని స్పష్టం చేశారు. ఇక ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ఎంఐఎం నేతలు, కార్యకర్తలు, తమ పార్టీకి ఓటువేసిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 403 స్థానాలకు గాను బీజేపీ 271 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా ఎస్పీ 127 స్థానాల్లో, బీఎస్పీ 1, కాంగ్రెస్ 2, ఇతరులు 2 స్థానాల్లో ముందంజలో ఉన్నారు.

## లక్షా రెండు వేల ఓట్లతో యోగి విజయం

### రెండో దఫా సిఎంగా రికార్డు సృష్టించబోతున్న యోగి



**లక్నో, మార్చి 10 (అక్షర వెలుగు):** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లక్షా రెండు వేల మెజార్టీతో గెలుపొందారు. గోరఖ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా నెగ్గారు. అంతేకాదు గోరఖ్‌పూర్ ఎంపీ నియోజకవర్గంలోని మొత్తం 9 అసెంబ్లీ స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ ఘన విజయం సాధించింది. మునుపటి కంటే 40 స్థానాలు తగ్గినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ కంటే సుమారు 70 స్థానాలు అధికంగానే సాధించింది. లఖింపూర్ ఖేరీ ఘటన, వ్యవసాయ చట్టాలు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రతిపక్షాలు ఎంత గగ్గోలు పెట్టినా.. చివరికి యోగీ మాయాజాలమే పనిచేసింది. యోగీ ఆదిత్యనాథ్ ఒక ముఖ్యమంత్రిగా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే కాకుండా తాను వ్యక్తిగతంగా కూడా ఘన విజయం సాధించారు. గోరఖ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో దిగిన యోగీ ఏకంగా లక్ష ఓట్లకుపైగా మెజారిటీతో గెలిచారు. ఇకపోతే ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఘన విజయం సాధించి పెట్టిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరో సారి సిఎంగా బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే ఆయన ఎన్నో సరికొత్త రికార్డులు సృష్టించ నున్నారు. ఉత్తరప్రదేశ్‌లో అయిదేళ్ల పదవీకాలం పూర్తయిన తర్వాత మరోసారి అధికారం చేపట్టే మొదటి ముఖ్యమంత్రిగా యోగి రికార్డు సృష్టిస్తారు. ఆ రాష్ట్రంలో 1985 తర్వాత అధికారాన్ని తిరిగి నిలబెట్టుకున్న తొలి పార్టీగా బిజెపి రికార్డు సృష్టిస్తుంది. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు తిరిగి ఆ పదవిని చేపట్టినప్పటికీ వారు అయిదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయలేదు. యోగి మాత్రం అయిదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసిన తర్వాత మళ్లీ ఆ పదవిని చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎంఎల్‌ఏగా పోటీ చేసి గెలిచి యుపి ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం 15 ఏళ్లలో తొలిసారి అవుతుంది. అదే విధంగా నోయిడాలో పర్యటించి పదవిని నిలబెట్టుకునే నేతగా కూడా ఆయన నిలవనున్నారు. నోయిడాలో పర్యటించిన ముఖ్యమంత్రి పదవిని కోల్పోతారనే నమ్మకం గతంలో బలంగా ఉండేది. 49 ఏళ్ల యోగి ఆదిత్యనాథ్ మొదట్లో గోరఖ్‌పూర్ మఠానికి పరిమితమై ఉండేవారు. ఆయన ' హిందూ హృదయ సామ్రాట్' అని ఆయన మద్దతుదారులు అంటారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని పౌరీ గర్వాల్ ప్రాంతానికి చెందిన పంచుర్‌లో 1972 జూన్ 5న జన్మించిన ఆదిత్యనాథ్ 1990లో అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొనేందుకు ఇల్లు వదిలిపెట్టారు. గర్వాల్ యూనివర్శిటీనుంచి సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన అప్పటి బిజెపి నేత మహంత్ అవైద్యనాథ్ శిష్యరికంలో రాజకీయాల్లో ఎదిగారు. తన తర్వాత యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్ మందిరానికి ప్రధాన అర్చకుడవుతారని అవైద్యనాథ్ ప్రకటించారు. అప్పటికి ఆదిత్యనాథ్ వయస్సు22 ఏళ్లు. యూనివర్శిటీలో ఏబివిపిలోచురుగ్గా పని చేశారు. 1998లో అవైద్యనాథ్ ఆశీస్సులతో ఆయన ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న గోరఖ్‌పూర్‌నుంచి పోటీ చేసి గెలుపొందారు. అప్పటికి ఆదిత్యనాథ్ వయసు 28 ఏళ్ల మాత్రమే. అప్పటినుంచి 2017 మార్చిలో యుపి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే వరకు అయిదు సార్లు ఆ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2017లో భారతీయ జనతా పార్టీ ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన తర్వాత ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి పదవికి ఆదిత్యనాథ్‌ను పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఇప్పటివరకు కరుడుగట్టిన హిందుత్వ వాదిగా ముద్ర పడిన ఆదిత్యనాథ్ నేతృత్వంలో ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకొంది. ఉత్తరప్రదేశ్‌కు వెలుపల కూడా ఆదిత్యనాథ్ ప్రత్యేక ఆకర్షణ సంపాదించారు. ఇప్పుడు బిజెపి అగ్రనేతల్లో ఒకరుగా నిలిచారు. ఇప్పుడు మరోసారి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ పగ్గాలు చేపడితే వరసగా రెండో సారి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన అయిదో నేత అవుతారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com